ఆబాలగోపాలం.. ఆనంద పరవశం



తిరుపతిలో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన నాల్గవ బాలోత్సవం ఆబాలగోపాలాన్ని అలరించింది. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్నిచ్చాయి.
- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 63,539 మంది దర్శించుకున్నారు. రూ.3.76 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ

శ్రీవారి సర్వదర్శనానికి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

పట్టణాలపై కాసుల వర్షం

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పుర, నగర పాలక సంస్థల ఖాతాలకు 2024-25 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు జమయ్యాయి. ఈ నిధులను ఇంటింటికి రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, మురుగు పారుదల మెరుగు, వరద కాలువల నిర్మాణం, మురుగు శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికల అభివృద్ధికి వినియోగించాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కౌన్సిల్ ఎన్నికలు జరగకపోవడంతో శ్రీకాళహస్తి, గూడూరు పురలకు నిధులు మంజూరు కాలేదు.

➡ 15వ ఆర్థిక సంఘం నిధుల జమ

మంజూరైన నిధులు (రూ.కోట్లలో)

పట్టణాలు	బైండ్	అన్‌బైండ్
తిరుపతి	7.52	5.02
వెంకటగిరి	1.14	0.76
సూళ్లూరుపేట	1.04	0.69
నాయుడుపేట	1.12	0.77

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మండల, డివిజన్ కార్యాలయాలు, కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు.

కావలెను
- బ్రాంచ్ హెడ్ • డిప్యూటీ HR మేనేజర్
- టీం లీడర్స్ • సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
- ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్స్
- ఏక్ససరీస్ ఇన్‌ఛార్జ్
- ఏక్ససరీస్ ఫిట్టర్
- PDI ఎగ్జిక్యూటివ్ • PDI టెక్నీషియన్
- అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ • రిసెప్షనిస్ట్
- డ్రైవింగ్ స్కూల్ ఇన్‌ఛార్జ్
- డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్

WALK IN INTERVIEW
సోమవారం నుండి శనివారం వరకు
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు
VISHNU CARS
సర్వే నెం. 192/2ఎ/2ఎ, నెం. 19, తిరుపతి బైపాస్ రోడ్, కొట్రమంగళం, రేణిగుంట, తిరుపతి.
సంప్ర: 9121414049, 9154983848
hrdnlr@vishnucars.in

మూగ రోదన.. మృత్యుఘోష

➡ జూలో వరుస మరణాలతో కలవరం
➡ అందుబాటులో లేని ఆధునిక వైద్యం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో పునరావాసం పొందుతున్న వన్యప్రాణుల మృత్యు ఘోష కలవరపెడుతోంది. ఏడాది కాలంగా వరుసగా వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. జూ అధికారులు చెబుతున్నట్లు వివిధ రకాల అనారోగ్య కారణాలతో ఎక్కువ శాతం జంతువులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇది చాలదన్నట్లు ప్రమాదాలు, వృద్ధాప్యం రూపంలోనూ మృత్యువు కబళిస్తోంది.



మృతి చెందిన మగ జాగ్వార్ కుశ (పాతచిత్రం)

లెక్కల్లో గందరగోళం

పోస్టుమార్టం నివేదికల్లో వులు వివిధ వ్యాధులతోనే చనిపోతున్నట్లు స్పష్టమవుతోంది. వయసు మీరి చనిపోతున్న జంతువుల వయసులోనూ అధికారుల లెక్కలు వేరేలా ఉన్నాయి. 11 నుంచి 23 ఏళ్ల వయసు వరకు చనిపోతున్న జంతువుల మరణాలనూ పృద్ధాప్య మరణాలేనని తేల్చుతున్నారు. అడవుల్లో జీవించే వాటి కంటే జూ పార్కుల్లో అన్ని సదుపాయాల మధ్య రక్షింపబడే వన్యప్రాణులు ఐదు నుంచి పదేళ్లు ఎక్కువకాలం జీవిస్తుంటాయి. జూలో ఆధునిక వైద్య విధానాలు, పరికరాల సమస్యతో సరైన వైద్యం అందడం లేదనే విమర్శలున్నాయి. అధికారులు మాత్రం సీజనల్ వ్యాధులు, నిరవధికంగా కురిసే వర్షాలతో పుట్టుకొచ్చే బ్యాక్టీరియా కూడా వాటిని కోలుకోలేని దెబ్బతీశాయంటున్నారు.

- 2024 నవంబరు నుంచి 2025 అక్టోబరు వరకు జూపార్కులో రాయల్ బెంగాల్ టైగర్లు, తెల్లపులులు, జాగ్వార్, సింహాలు, ఇప్పుడు వాలబీ లాంటి అరుదుగా చెప్పుకొనే 7 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి.
- ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఐదు వన్యప్రాణులు చనిపోయాయి.

సీజనల్ వ్యాధులతోనే ఇబ్బంది..

జూపార్కులో భద్రత, సదుపాయాల మధ్య వన్యప్రాణులను కాపాడుతుంటాం. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చే జంతువులు సీజనల్ జబ్బులను తట్టుకోలేకపోతున్నాయి. అన్ని పార్కుల్లోనూ ఇలాంటి పరిస్థితులుంటాయి. త్వరలో మరిన్ని తుపాన్లు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. - సి.సెల్వం, క్యూరేటర్

అమ్మ మాటలే ఐఏఎస్‌ను చేశాయి

■ ఇంటి నుంచే సివిల్స్‌కి సన్నద్ధత..!
■ అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ



మొదటి అడుగులోనే విఫలం.. రెండోది ఇంటర్వ్యూ.. చతికిలపడ్డారు.. మూడోది ప్రిలిమ్స్ ముందు బోల్తాపడ్డారు.. ఈ వరుస వైఫల్యాలు ఎంతో వేదనకు గురిచేశాయి. అయినా ఆగిపోలేదు.. అలిసిపోలేదు.. నా వల్ల కాదని పుస్తకం వదల్లేదు సందీప్ రఘువాన్షీ. ఓటమి పాఠాల స్ఫూర్తితో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించారు. తిరుపతికి అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్)గా వచ్చారు. ఈ స్థాయికి చేరుకునేందుకు చేసిన అలుపెరుగని పోరాటాన్ని 'ఈనాడు'తో పంచుకున్నారు..
- తిరుపతి, ఈనాడు డిజిటల్

మధ్యప్రదేశ్‌లోని మారుమూల గ్రామం అమ్రోడ్ మాది. నాన్న మహేంద్ర రైతు.. అమ్మ జానకీ టీచర్.



అమ్మ కల..

నేను నిరాశపడిన ప్రతిసారీ అమ్మ భరోసా ఇచ్చేది. కలెక్టర్ తలుచుకుంటే జిల్లా రూపురేఖలు పూర్తిగా మార్చొచ్చని.. ఐఏఎస్‌ల స్ఫూర్తి ప్రస్థానాన్ని చెప్పేది.. అలా వెన్నుతట్టి ప్రోత్సహించింది.

కంపెనీలో నష్టపోయా

రైతు బిడ్డగా.. మారుమూల గ్రామీణుల జీవన స్థితిగతులు దగ్గర నుంచి చూస్తూ పెరిగా. ఉన్నతంగా చదువుకుంటే అందరి తలరాతలు మార్చొచ్చని అమ్మ తరచూ చెప్పేది. ఆ స్ఫూర్తి పాఠాలు ఐఏఎస్‌ని కావాలనే లక్ష్యాన్ని బలపరిచాయి. ఐఐటీ దిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలిగా.. కానీ పైచదువులకు ఆర్థిక స్థోమత లేదు. ఇంట్లో అడగలేక ఓ ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగంలో చేరా. కొన్నాళ్లు చేశాక 2018లో సొంతంగా రూ.60 లక్షలతో కంపెనీ పెట్టా. కానీ కొవిడ్‌తో నష్టం రావడంతో మూసేశాం.

గ్రామాల రూపు రేఖలు మార్చాలి..

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం. జిల్లాకు 50 శాతం జీడీపీ పరిశ్రమల నుంచి వస్తోంది. ఈ రెండింటిని సమన్వయం చేసుకుని పని చేయాలంటే కత్తిమీద సామే. ప్రధానంగా మారుమూల గ్రామీణులు, రైతుల జీవన స్థితిగతులను మార్చేందుకు పరిశీలించా. ఇక్కడ రిస్క్ తీసుకునేందుకు చాలా వ్యాపార సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించొచ్చు.

అభిరుచులు



ఈత కొడతా..
స్నేహితులతో క్రికెట్ ఆడటమంటే ఇష్టం.. కానీ స్విమ్మింగ్ చేద్దామంటే చాలు.. వెళ్లిపోతా.



ఆహారం
శాకాహారం, దాల్‌బటి.



పుస్తకాలు..
స్వాతంత్ర్య సమరయోధులవి, అత్యంత పేద గ్రామాల్లోనూ ప్రాజెక్టులు, వాటి పనితీరు ఎలా ఉండాలో చెప్పిన 'ఏప్రీబడి లవ్స్ ఏ గుడ్ డ్రాట్' పుస్తకం చాలా ఇష్టం.

యువపారిశ్రామికవేత్తల ప్రస్థానంతో మ్యాగజైన్

ఇటీవల ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను దగ్గరుండి చూసుకున్నా. 800 స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు ఆలోచనలొస్తే 215 ఎంపిక చేశాం. ప్రారంభోత్సవంలో 60 మంది ప్రదర్శనలిచ్చారు. ఉత్తమ ఆలోచనలున్న 30 మంది పారిశ్రామికవేత్తల స్ఫూర్తిదాయక ప్రయాణాలను ఒక మ్యాగజైన్‌లా ముద్రించి.. ఎయిర్‌పోర్ట, తిరుపతి.. తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే ఆలోచనను ఉన్నతాధికారులతో పంచుకున్నా.. త్వరలో కార్యరూపం దాల్చనుంది.

ఉచిత ఆన్‌లైన్ క్లాసులే..



పైసా.. పైసా కూడబెట్టిందంతా నష్టపోయా. దీంతో సివిల్స్ వైపు దృష్టి సారించా. ఇంట్లోనే ఆన్‌లైన్‌లో ఉచితంగా క్లాసులు వింటూ సెల్‌లోనే రాసుకునేవాడ్ని. మాక్ టెస్టులు రాస్తూ సన్నద్ధమయ్యా. అయినా మూడుసార్లు వరుస వైఫల్యాలే. బాధలో నుంచి బయటకొచ్చేందుకు కొన్ని నెలలుపట్టింది. నాలుగోసారి ప్రయత్నించా.. ఊహించిన విధంగా 967 మార్కులతో యూపీఎస్సీ 277వ ర్యాంకు వచ్చింది.

4న ఉద్యోగ మేళా

తిరుపతి(కలెక్టరేట్): బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో 4న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం తెలిపారు. చెన్నైకి చెందిన 18 కంపెనీలు 860 ఉద్యోగాలను భర్తీ చేస్తాయన్నారు. సమాచారం కోసం 81435 76866, 99888 53335.

హీలియోస్ హాస్పిటల్స్
కొత్త భవనంలోకి
మార్చబడినది
పాత భవనంలో సేవలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి
గమనిక : మాకు ఇతర బ్రాంచ్‌లు లేవు
డోర్ నెం.1-11, చెన్నాయగుంట, ఎస్.వి.ఇంజినీరింగ్ కాలేజ్ (SVCE) ప్రక్కన కరకంబాడి మెయిన్‌రోడ్డు, తిరుపతి - 517507
☎ : 0877-2223636/39,
✆ : 7331123637/38


ముఖ్యమంత్రి మెచ్చారు.. కానీ..!

■ ఆలన కరవైన అధునాతన వ్యర్థాల నిర్వహణ కేంద్రం
■ పూర్తిస్థాయిలో వినియోగిస్తే ప్రయోజనాలు



"తిరుపతిలో ఇంత పెద్ద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఉందా.. దీన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి. - స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలివీ..

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చుకున్న ఈ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం రేణిగుంట మండలం తూకివాకంలో ఉంది. రూ.120 కోట్లతో తెదేపా హయాంలో నిర్మించిన కేంద్రం నిర్వహణ వైకాపా హయాంలో నీరుగారింది. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే ప్రతి కిలో వ్యర్థాన్ని నిర్వహించి జీరో వేస్టేజ్ నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేయాల్సి ఉండగా.. లక్ష్యానికి సుదూరంగా పయనిస్తోంది.



తూకివాకంలోని మురుగునీటి శుద్ధి కుంటలు

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్: నగరంలో నిత్యం 25 టన్నులకు పైగా భవన నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. రోజుకు 80 టన్నుల సామర్థ్యం గల ఈ ప్లాంట్ వ్యర్థాలతో ఫుట్‌పాత్‌లకు వినియోగించే పేవర్ బ్లాక్స్, పార్కింగ్ టైల్స్ తయారు చేయొచ్చు.

ప్రస్తుతం: భవన నిర్మాణ వ్యర్థాల్ని ప్లాంట్‌కు చేర్చడంలో నగరపాలిక విఫలం కావడంతో ఇది పని చేయడం లేదు.

మురుగు నీటిశుద్ధి ప్లాంట్
నగరంలో నిత్యం 55 ఎంఎల్‌డీల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ప్లాంట్‌లో 32 ఎంఎల్‌డీల నీటిని శుద్ధి చేయొచ్చు. ఓ సిమెంట్ కర్మాగారానికి నిత్యం 5 ఎంఎల్‌డీల శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తూ నెలకు రూ.15 లక్షల ఆదాయం పొందుతున్నారు. రోజూ 18 ఎంఎల్‌డీల నీటిని స్థానిక రైతుల అవసరాలకు సరఫరా చేస్తున్నారు. మరో 25 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కోసం రూ.47 కోట్ల ప్లాంట్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

పాడి వ్యర్థాల నిర్వహణ.. రోజుకు వంద టన్నుల ప్లాస్టిక్, కాగితపు, గాజు, ఇతర పాడి వ్యర్థాలు నిర్వహించగల ప్లాంట్‌లో 40 టన్నుల వ్యర్థాల్నే ప్రాసెస్ చేస్తున్నారు. ఓ ప్రైవేటు సంస్థ బేళ్లు, కట్టలుగా తయారు చేసిన వ్యర్థాల్ని కర్మాగారాలకు కిలో రూ.40 చొప్పున విక్రయిస్తుండగా.. అందులో రూ.2 నగరపాలికకు చెల్లిస్తోంది.

తడివ్యర్థాల... తడి వ్యర్థాల్ని సేంద్రియ ఎరువుగా మార్చి రైతులకు, నగరపాలిక అవసరాలకు వినియోగించే లక్ష్యంతో రూ.3 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ పెట్టారు. రోజుకు పంద టన్నుల వ్యర్థాల్ని నిర్వహించవచ్చు. ప్రస్తుతం మూతపడింది.



బయో మిథనైజేషన్ ప్లాంట్
హోటళ్లు, మార్కెట్లు, వసతిగృహాల్లోని తడి, ఆహార వ్యర్థాలతో సీఎన్‌జీ ఉత్పత్తికి ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 50 టన్నుల వ్యర్థాలు కావాల్సి ఉండగా.. 20 టన్నులకు మించి రావడం లేదు. దీంతో 700 కిలోల బయోగ్యాస్ ఉత్పత్తి అవుతోంది. దీన్ని కిలో రూ.76కు విక్రయిస్తున్నారు.

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్@ అరగొండ
Apollo HOSPITALS CHENNAI
పరిస్థితులు/ లక్షణాలు:
- భుజంలో నొప్పి
- వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి
- ఆస్థియోఆర్థరైటిస్
- జగుసుకుపోయిన & వంగని భుజం
- స్పాండిలైటిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
- లిగమెంట్ సమస్యలు
- టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
- మోకాలు & తుంటి మార్పిడులు
డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ ది డిపార్టమెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్, చెన్నై
శనివారం, 08 నవంబర్ 2025 | ఉ.9.00 గం. - మ.2.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
EHS పథకం కలదు
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 99854 15915

నేడు వైశిక ద్వాదశి ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: వైశిక ద్వాదశి పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో సాలకట్ల వైశిక ద్వాదశి ఆస్థానాన్ని ఆదివారం తితిదే నిర్వహించనుంది. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి, భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందు మాడవీధుల్లో ఊరేగిస్తారు.

ముగిసిన డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఈ విద్యా సంవత్సరం డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. మూడు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తికాగా 42.5% ప్రవేశాలు జరిగాయి. క్వాంటమ్ కోర్సులతోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీకి తదితర కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపారు. తితిదే నిర్వహణలోని ఎస్వీ ఆర్ట్స్, ఎస్‌జీఎస్, ఎస్వీ ఓరియంటల్, శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాలల్లో మొదటి, రెండు విడతల్లో 90 శాతం ప్రవేశాలు పూర్తయ్యాయి.

ఎస్వీయూ పరిధిలోని కళాశాలలు
ప్రభుత్వ 18, ప్రైవేటు 103
సీట్లు 31,514, చేరికలు 42.50 శాతం
తితిదే కళాశాలలు 4
సీట్లు 3,736, చేరికలు 90 శాతం

ఇవీ వివరాలు
1న: ద్రువపత్రాల అప్‌లోడింగ్ పూర్తి
2న: ఐచ్ఛికాల నమోదు
3, 4న: సీట్ల కేటాయింపు
7 లోపు కళాశాలల్లో చేరాలి

104FM Tirupati
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అప్పు అడగటానికి వచ్చి.. అంతమొందించి

■ భార్యతో కలిసి పినతల్లి హత్య ■ వారం రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో సంచలనం రేకెత్తించిన ఒంటరి మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ఈ హత్యలో మృతురాలి బావ కుమారుడు, అతని భార్యతో కలసి దురాగతానికి పాల్పడినట్లు సీఐ మురళీనాయుడు శనివారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. నాగలాపురం బీసీకాలనీకి చెందిన మునిలక్ష్మి (55)భర్త 33 ఏళ్ల కిందట మరణించడంతో తల్లిదండ్రుల చెంతకు చేరింది. చేతిమగ్గం నేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. గత నెల 24న ఆమె భర్త అన్న మునిస్వామి కుమారుడు నీలి దుర్వాసులు, అతని భార్య మునీశ్వరులు నాగలాపురానికి వచ్చారు. తన పినతల్లి ఇంటిలో భార్యతో ఒక రోజు ఉన్న దుర్వాసులు మునిలక్ష్మిని హత్య చేసి.. 25న తెల్లవారుజామున వెళ్లిపోయారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు

అక్కడే పడుకొని..

మునిలక్ష్మి ఇంటికి వచ్చిన హంతకులు తొలుత ఆమెను రూ.30 వేలు అప్పుగా అడిగారు. ఇవ్వక పోవడంతో రాత్రి పడుకున్నారు. ఉదయం మూడు గంటలకు మునిలక్ష్మి కాళ్లను మునీశ్వరి పట్టుకోగా.. ముఖంపై దిండు పెట్టి దుర్వాసులు నులిమి చంపాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న 35.300 గ్రాముల రెండు బంగారు చైన్లతో పాటు రెండు జతల కమ్మలు, ఒక జత మాటీలు, రెండు ఉంగరాలతో 4 గంటల సమయంలో ఇంటిని విడిచి పరారయ్యారు. జాగిలాలు గుర్తు పట్టకుండా కారంపొడి చల్లారు.

సీసీ కెమెరాల ఆధారంగా గుర్తింపు

స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆసరాతో అనుమానితుల చిత్రాలను సేకరించారు. వారం రోజుల వ్యవధిలో హంతకులను తిరుపతి సమీపంలోని మంగళంలో పట్టుకుని శనివారం కోర్టులో హాజరుపరిచారు.

- **గతంలో హత్య చేసి..** హంతకులు తమిళనాడులోని మాదరపాకంలో స్థిరపడ్డారు. అక్కడ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని భార్యను 2000లో హత్య చేశారు. ఈ కేసులో చెంగల్పట్టు కోర్టు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2018లో విడుదలై తిరుపతిలోని మంగళంలో ఉంటున్నారు.

మా వైద్యులను సంప్రదించండి - అపోలో చెన్నై న్యూరో క్లినిక్ @ తిరుపతి & అరగొండ
Apollo HOSPITALS CHENNAI
వ్యాధి లక్షణాలు/ పరిస్థితులు
- మూర్ఛ
- మెదడులో కణుతులు
- సెరిబ్రల్ స్ట్రోక్
- వెన్నునొప్పి
- మెడనొప్పి
- ముఖ భాగంలో నొప్పి
- వంగని వెన్నుపూస & ఇతర నాడీ సంబంధ సమస్యలు
డా. ఎం. బాలమురుగన్
DNB (న్యూరో సర్జరీ), FNS (జపాన్)
FNS (ఆస్ట్రేలియా), FAANS (USA)
సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్
శనివారం, 08 నవంబర్ 2025 | సా.5.00 గం. - రా.8.00 గం. వరకు
అపోలో క్లినిక్ 29 ఓల్డ్ తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి - 517501
ఆదివారం, 9 నవంబర్ 2025 | ఉ.10.00 గం. - ఉ.11.30 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జి)
ఆర్థోసోప్పి, మొత్తం తుంటి మార్పిడి మరియు వెన్నుముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం కలదు
తిరుపతి అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9491139025 / 9985422583
అరగొండ అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9100681066 / 9985415915

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట



సేవలకు సత్కారం

కోట, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో సేవలు అందించిన కోట తహసీల్దారు జయజయరావును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించారు. అమరావతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో సైక్లోన్ మొంథాఫైటర్ అవార్డును అందజేశారు.



గూడూరులో నిమ్మ ధరలు
మొదటి రకం: కేజీ రూ. 20 నుంచి రూ. 35 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

గ్రామ కార్యదర్శి సస్పెన్షన్

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కయ్యూరు గ్రామ కార్యదర్శి మోహన్‌రాజును సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలొచ్చాయి. వివాహ ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో కార్యదర్శి అవకతవకలకు పాల్పడినట్లు ఇటీవల అధికారుల విచారణలో తేలడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కయ్యూరు పంచాయతీకి వెంగమాంబాపురం కార్యదర్శిని, నిడిగల్లుకు సిద్ధాగుంట కార్యదర్శిని ఇన్‌ఛార్జిగా నియమించినట్లు డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన


ర.భ. అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పడమర వీధి, పాత ఉపఖజానా కార్యాలయం ఎదుట ర.భ. రోడ్డును శనివారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి సీఎస్ఆర్ నిధులతో రోడ్డు శాశ్వతంగా త్వరలో పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పోలేరమ్మ కమిటీ ఛైర్మన్ ఎన్.సుబ్బారావు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు జీవీఆర్ నాయుడు, నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. **నాయుడుపేట, న్యూస్‌టుడే:** నాయుడుపేట ఏల్.ఏ సాగరంలోని పీసీఎస్ గోదాములో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందజేశారు.

చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ పూజలు


ఆలయంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం(ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం చేపట్టనున్న ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శనివారం రాత్రి చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మి స్వాగతం పలికారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, షార్ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం


సరకులు అందిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ ప్రమీల, మధురెడ్డి

కోట, న్యూస్‌టుడే: కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని 250 మంది మత్స్యకారులకు శనివారం అధికారులు, తెదేపా నాయకుల చేతుల మీదుగా నిత్యావసర సరకులను అందజేశారు. ప్రమీల, ఎంపీటీసీ సురేష్, మాజీ ఎంపీటీసీ చెంగాళ్‌రావు డిప్యూటీ తహసీల్దారు మల్లికార్జునరావు పాల్గొన్నారు. **వాకాడు, న్యూస్‌టుడే:** మొంథా తుపాను కారణంగా జీవనాధారం కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని వాకాడు ఏఎంసీ ఛైర్మన్ మద్రి ప్రమీల అన్నారు. అంజలాపురం గ్రామంలో మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరకులను ఆమె పంపిణీ చేశారు. వైస్ ఛైర్మన్ మధు రెడ్డి, కోట ఎంపీటీసీ దారా సురేష్, తెదేపా నేతలు పాల్గొన్నారు.

సాగుకు సిద్ధం.. రబీకి ఊతం


వరద నీటితో వాకాడులోని చెరువు

✦ నెల ముందుగానే అందిన నీరు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను పుణ్యమా అంటూ గూడూరు డివిజన్‌లోని చెరువులు, వాగులు, నదులు జలకళ సంతరించుకున్నాయి. గత ఐదేళ్లుగా పూర్తి స్థాయిలో నిండని చెరువులు సైతం ప్రస్తుతం నిండుకుండలా మారాయి. రైతులకు నెల రోజుల ముందుగానే సాగునీరు అందడంతో రబీ పంటలకు సిద్ధమవుతున్నారు.

వివరాలిలా..

నియోజకవర్గం	చెరువులు	ఆయకట్టు	నీటి నిల్వ సామర్థ్యం (ఎంసీఎఫ్‌టీల్లో)
గూడూరు	280	55574	4694
సూళ్లూరుపేట	474	67033	5542
వెంకటగిరి	256	25000	1173
స్వర్ణముఖి బ్యారేజీ	10	9500	35
	1020	1,57,107	11,444

నియోజకవర్గాల పరిధిలో // టీఎంసీలు

గూడూరు డివిజన్‌లోని గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లోని చెరువులు, రొయ్యల వాగులు, స్వర్ణముఖి, కాళంగి, పంబలేరు వాగు సైతం వరద నీటితో నిండాయి. వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి ఈ ఏడాది ఆగస్టు నుంచే నీరు పుష్కలంగా రావడంతో పది చెరువులకు నీరు చేరింది. వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో 256 చెరువులు ఉండగా 66 నిండుకుండలా మారాయి. 1173 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యం మేర నీరు నిల్వ ఉండటంతో 25 శాతం చెరువులు మాత్రమే నిండాయి. డివిజన్‌లో గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో 90 శాతం చెరువులు నిండుకోగా, మిగతావి 75-80 శాతంలో ఉన్నాయి. ప్రస్తుతం 11 టీఎంసీల నీరు మూడు నియోజకవర్గాల పరిధిలో నిల్వ ఉంది. పంబలేరు వాగులోకి 2 వేల క్యూసెక్కులు, కాళంగి నదిలోకి 3 వేలు క్యూసెక్కులు వరదనీరు చేరింది. మూడు నియోజకవర్గాల పరిధిలో 1,57,107 ఎకరాలు అధికారికంగా ఉండగా, అనధికారికంగా మరో 30 వేల ఎకరాలకు నీరు అందుతుంది.

30 వేల క్యూసెక్కులు విడుదల

వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి 40 వేల క్యూసెక్కుల నీరు చేరింది. 10 వేల క్యూసెక్కులు చెరువులకు విడుదల చేయగా. 35 ఎంసీఎఫ్‌టీ సామర్థ్యం మేర నీటిని నిల్వ ఉంచారు. 30 వేల క్యూసెక్కులను గత పది రోజులుగా దిగువకు విడుదల చేశారు. ఈ విషయమై జలవనరుల శాఖ గూడూరు ఈఈ బాబును వివరణ కోరగా వరద నీరు చేరుకోవడంతో రైతులకు సాగునీటి కష్టాలు తొలగినట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. గూడూరు : 85002 02046 | నాయుడుపేట: 80085 73970 | సూళ్లూరుపేట: 96188 78782 | వెంకటగిరి : 80085 73966 | సమయం 10 AM TO 1 PM

గూడూరు పట్టణం,న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధిలోని కామాక్షినగర్ ప్రాంతంలో కాలువల్లో మురుగు పారడం లేదు. – వెంకటరమణ, కామాక్షినగర్
సమాధానం: కాలువల్లో సిబ్బందితో పూడిక తొలగించి మురుగు వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్
నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: అన్నమేడు వెళ్లే రోడ్డు పొడవునా గండ్లు పడి కంపచెట్లతో సమస్యగా ఉంది. – రవి, స్థానికుడు
సమాధానం: చెట్లను తొలగించి గండ్లు పూడ్చి వేస్తాం. – డీఈ పరమేశ్వరి ర.భ
సమస్య: అగ్రహారపేట నుంచి ఎక్సైజ్ కార్యాలయం వద్దకు వెళ్లే వీధి చెట్లతో కమ్ముకుపోయింది. – బాబు, స్థానికుడు
సమాధానం: చెట్లను తొలగిస్తాం. – ఎస్.కే. ఫజలుల్లా, కమిషనర్
సమస్య: దర్గా కూడలిలో చెత్తాచెదారం, కూరగాయలు గుట్టలుగా పారబోస్తున్నారు. – రాము, స్థానికుడు
సమాధానం: చెత్తాచెదారం వేయకుండా వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశాం.
వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 24వ వార్డు అంబేడ్కర్ నగర్ కాలనీలో 20 రోజులుగా చెత్త నిల్వలు పేరుకుపోయాయి. – నారాయణ
సమాధానం: కార్మికులకు సూచనలు చేసి నిల్వలు తొలగించేలా చూస్తాం. – రామారావు, పారిశుద్ధ్య అధికారి


బహుమతులతో వివేకానంద పాఠశాల విద్యార్థులు


మినర్వా పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిత్రలేఖనం.. బహుమతుల ప్రదానం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను బి.లాస్య, పి.మేరీ పవిత్ర, వి.త్రివేణిలు సాధించారు. మినర్వా పాఠశాలలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో బి.ప్రదీప్తరెడ్డి, ఎం.రుచిత, కె. సుష్మమోక్షిత లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం

వాకాడు, న్యూస్‌టుడే: విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమని భాజపా సీనియర్ నేత శ్రీ భారత్ ట్రస్టు ఛైర్మన్ కె.కోటేశ్వరరావు అన్నారు. శనివారం కొండూరుపాలెం, తూపిలిపాలెం గ్రామాల్లో ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న విద్యా వికాస్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలయ్య, కాపు మహేంద్ర, వెంకటేష్, కొండూరు చిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం


పింఛను అందజేస్తున్న తెదేపా నేతలు

గూడూరు పట్టణం: కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని తెదేపా నేతలు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కిరణ్‌కుమార్, చెంచురామయ్య, శ్రీనివాసులు, ఇస్రాయిల్ పాల్గొన్నారు.


అలంకరణలో అయ్యప్పస్వామి

వేడుకగా కుంభాభిషేకం

తడ, న్యూస్‌టుడే: తడకండ్రిగలో కాళికా మాత ఆలయ 11వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం కుంభాభిషేకం నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు పరంధామయ్య ఆచారి, సభ్యులు పాల్గొన్నారు. **వెంకటగిరి:** కుమ్మరిగుంటలోని అయ్యప్ప ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. **వాకాడు:** వాకాడులోని సాయి సేవా నిలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పలు ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. **బాలాయపల్లి:** అలిమిలి సమీపంలోని కనుమరాయికొండపై లక్ష్మీనరసింహుని ఆలయంలో విశేష పూజలు చేశారు. మూల విరాట్‌ను పూలతో అలంకరించారు.

పారదర్శకంగా యూరియా పంపిణీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం అన్నారు. శనివారం పట్టణంలోని వెంకటగిరి, లాలాపేట సొసైటీల పరిధిలో రైతులకు యూరియా పంపిణీ చేపట్టారు. పుల్లుకొల్లు రాజేశ్వరరావు, సత్యనారాయణ, ఆనంద్, చేనేత రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సూరి, డైరెక్టర్లు రవీంద్రుడు, గురుప్రసాద్ పాల్గొన్నారు.

బిల్డింగ్ అమ్మబడును

సూళ్లూరుపేట హోలీక్రాస్ స్కూల్ ప్రక్కన 3 అంతస్తుల భవనం (9 ఇళ్లు, 3BHK-1, 2BHK-4, 1BHK-4) అమ్మకానికి కలదు. కట్టుబడి 9500 Sft, Plot విస్తీర్ణం 2,744 Sft గెస్ట్‌హౌస్, హాస్టల్స్, క్లినిక్స్, రెసిడెన్షియల్ లకు అనుకూలం. వాటర్ అన్‌లిమిటెడ్, ఇళ్లకు వాటర్ ట్యాంక్స్.

Cont: 94404 20144

రోడ్డు కుంగినా పట్టదు



కోట నుంచి బీసీ గురుకుల కళాశాల వరకు ఇటీవల నిర్మించిన ర.భ రోడ్డు పలు చోట్ల కుంగిపోయింది. రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ రూ.1.82 కోట్ల నిధులు మంజూరు చేయించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి గురుకుల కళాశాల వరకు రోడ్డును నిర్మించారు. ర.భ ఇన్‌ఛార్జి ఏఈ మల్లికార్జునరావును వివరణ కోరగా త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోట

ముంచుకొచ్చి.. ముప్పు దాగి



గూడూరు - దుగరాజపట్నం రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాకాడు నుంచి దుగరాజపట్నంకు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి రోడ్డును కమ్మేశాయి. దీంతో చోదకులు పలు మార్లు ప్రమాదాల బారిన సందర్భాలు ఉన్నాయి. మలుపుల వద్ద సమస్య మరింత ఎక్కువగా ఉంది. ర.భ ఇంజినీర్లు కంపచెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వాకాడు

వరద జ్ఞాపకం.. నేటికీ పదిలం



ముట్టెంబాక- చిట్టమూరు వెళ్లే రహదారిలో 2015 వరదలకు చిన్నపాటి వంతెన కొట్టుకుపోయింది. స్థానికులు నడుం బిగించి తాత్కాలిక మరమ్మతులు చేసుకొని రాకపోకలు పునరుద్ధరించారు. తర్వాత ర.భ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసినా 2023లో వరదలకు మరలా రోడ్డు కొట్టుకుపోయింది. ఇప్పటికీ శాశ్వత మరమ్మతులు చేపట్టలేదు. - న్యూస్‌టుడే, వాకాడు



దుగరాజపట్నం ఓడరేవు ఎక్కడ?



ధర్నా చేస్తున్న మాజీ ఎంపీ చింతా మోహన్, కాంగ్రెస్ కార్యకర్తలు

వాకాడు: పన్నెండేళ్ల కిందట కాంగ్రెస్ హయాంలో మంజూరైన దుగరాజపట్నం ఓడరేవు నిర్మించాలని విభజన చట్టంలో పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని మాజీ ఎంపీ చింతామోహన్ విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఓడరేవును నిర్మించాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి శనివారం ఆయన వాకాడులో ధర్నా చేపట్టారు. దయాకర్, వెంకటయ్య, సమీవుల్లా పాల్గొన్నారు. **కోట:** కూటమి ప్రభుత్వం కేవలం కోటీశ్వరులకు అండగానే ఉంటూ పేదలను తుంగలో తొక్కేస్తోందని మాజీ ఎంపీ చింతామోహన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్ధవరంలో బహుజన ఐక్యవేదిక నాయకులు మీజూరు మాధవ్, పలువురితో చర్చించారు.

వృద్ధురాలికి అంత్యక్రియలు

గూడూరు పట్టణం: ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఉంటున్న సత్యవతి(85) అనే వృద్ధురాలు శనివారం మృతి చెందడంతో ఆశ్రమ నిర్వాహకురాలు కల్యాణి మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులను సంప్రదించారు. వారు వృద్ధురాలి అంత్యక్రియలను నిర్వహించారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	137
లేయర్	120
బ్రాయిలర్స్	246
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి శనివారం విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి


కరపత్రాలు విడుదల చేస్తున్న జైభారత్ సంస్థ ప్రతినిధులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: హిందూ-ముస్లింల ఐక్యతను చాటుతూ జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే జైహో 3వ జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆ సంఘం జాతీయ కార్యదర్శి లోకనాథ్ తెలిపారు. పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కరపత్రాలను శనివారం విడుదల చేశారు. నాగరాజు, విజయ్, శ్యామ్‌సుందర్, బాబురావు పాల్గొన్నారు.

అనుసంధానం కాక.. వేరే దారి లేక


✦ ప్రమాదకరంగా రహదారి దాటుతున్న ప్రజలు
నాయుడుపేట కోళ్ల ఫారం వద్ద ఇదీ పరిస్థితి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలను కలిపే సర్వీసు రోడ్లు లేక స్థానికులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. నాయుడుపేట మండలం కోళ్లఫారం వద్ద జాతీయ రహదారి పక్కనే శీతల గిడ్డంగి భవనాన్ని కేంద్ర నిధులతో చేపట్టారు. రైతులు పండించిన కూరగాయలు, పండ్లు నిల్వ చేసి మార్కెట్‌కు తరలింపునకు వీలుగా నిర్మించారు. ప్రజల రాకపోకలకు జాతీయ రహదారి నుంచి వెళ్లడానికి రోడ్డు వసతి లేదు. భవనం సమీపంలో 200 మీటర్ల దూరం వరకూ సర్వీసు రోడ్డు వేసి ఆపేశారు. వైకాపా హయాంలో రైతుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా రహదారి నిర్మించడంతో అవస్థలు తప్పడం లేదు.

వివరాలిలా..
- 71వ జాతీయ రహదారి నిర్మాణం : నాయుడుపేట- రేణిగుంట
- దూరం : 56 కిలోమీటర్లు
- వ్యయం : రూ.2300 కోట్లు
- పై వంతెనలు : 3
- ప్రధాన వంతెనలు :7
- చిన్న వంతెనలు :10
- అండర్‌పాస్‌లు :25

❖ పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు శిరసనంబేడు, చెంబడిపాళెం, పెసల గురప్పతోట, పాలచ్చూరు, దిరసనమాల, కప్పగుంటకండ్రిగ పలు గ్రామాల ప్రజల రాకపోకలకు సర్వీసు రోడ్డు లేదు. సర్వీసు రోడ్డు ఉంటే మూడు నాలుగు కిలోమీటర్లు తిరిగి పోవాల్సిన అవసరం ఉండదు. తాళ్వాయిపాడు వద్ద శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక రహదారిపై దాటుతున్నారు.

❖ నాయుడుపేట నుంచి పరిసర గ్రామీణ ప్రాంతాలను కలిపేందుకు సర్వీసు రోడ్డు లేదు. 16వ నంబరు జాతీయ రహదారి మల్లాం కూడలి నుంచి జువ్వలపాళెం, కారుమంచివారికండ్రిగ, మందబయలు, పెళ్లకూరు మండలం కానూరు, తాళ్వాయిపాడు గ్రామాలకు రాకపోకలకు సర్వీసు రోడ్డు వసతి లేకుండా చేశారు. రైతులు తాము పండించిన దిగుబడులను తరలించేందుకు దారి వసతి లేక నానా ఇక్కట్లు పడుతున్నారు. రహదారిని 10- 20 అడుగుల ఎత్తులో నిర్మించడంతో తంటాలు పడుతున్నారు.

❖ పెళ్లకూరు మండలం చావాలి వద్ద మిక్సిర్ ప్లాంట్ అమర్చారు. వాహనాలు వెళ్లేటప్పుడు సాధారణ మార్గంలో వెళ్లి తిరిగి ప్లాంట్ వద్దకు చేరుకునేటప్పుడు వ్యతిరేక దిశలో రావాల్సిన పరిస్థితి.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

పెళ్లకూరు, న్యూస్‌టుడే: నందమాల గ్రామంలో శనివారం గంధం వీరస్వామి(23) అనే యువకుడు విద్యుత్తు నియంత్రిక దగ్గరకు వెళ్లి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతంతో దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు మృతుడు పొలాల్లో ఉన్న పంపుసెట్టుకు విద్యుత్తు సరఫరా కాకపోవడంతో దగ్గరలో ఉన్న నియంత్రిక వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కింద కింద పడిపోయాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందారు. ఘటన ప్రాంతాన్ని ఎస్సై నాగరాజు పరిశీలించి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కోట, న్యూస్‌టుడే: కోట ఆర్టీసీ బస్టాండ్ మలుపు వద్ద స్కూటర్‌ను వాకాడు డిపోనకు చెందిన బస్సు ఢీకొంది. ద్విచక్రవాహన చోదకుడు హర్షద్‌కు గాయాలవగా స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మినపట్నం సమీపంలో లేబర్ కాలనీలో ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గూడూరు గ్రామీణ సీఐ కిశోర్‌బాబు, ఎస్సై సురేష్‌బాబు వివరాల మేరకు.. ఒడిశా ప్రాంతానికి చెందిన కూలీలు సాగరమాల రహదారి పనుల నిమిత్తం వచ్చారు. మద్యం మత్తులో కూలీలు సమీర్ నాయక్, నర్సింగ్ ఓరమ్ మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సమీర్ నాయక్ ఇనుపరాడ్డుతో నర్సింగ్ ఓరమ్‌పై దాడి చేయడంతో ఆయన మృతి చెందాడు. పరారైన సమీర్‌ను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

హుండీ చోరీ కేసులో ఇద్దరు..

తడ, న్యూస్‌టుడే: దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడే ఇద్దరు నిందితులను తడ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇటీవల వెండ్లూరుపాడు వేంకటేశ్వరస్వామి ఆలయం గేటు తాళాలు పగులకొట్టి హుండీలోని సొమ్మును చోరీ చేశారు. ఈ కేసులో సూళ్లూరుపేట పట్టణంలోని వట్రపాళేనికి చెందిన దిలీప్, ఆనంద్‌లను అరెస్టు చేసి సూళ్లూరుపేట కోర్టులో హాజరు పరచినట్లు తడ ఎస్సై కొండప నాయుడు తెలిపారు. నిందితుడు దిలీప్ పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. ఇద్దరు నిందితులకు కోర్టు రిమాండు విధించినట్లు ఎస్సై తెలిపారు.

इंडियन बैंक Indian Bank **ఇండియన్ బ్యాంక్** నాయుడుపేట బ్రాంచ్
ORR కాంప్లెక్స్, పాత GNT రోడ్డు, నాయుడుపేట-524126. ఫోన్ : 97019 44997

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నాయుడుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/ నిర్మాణాత్మకంగా (లాంఛనముగా) (ఏది వర్తింపునో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.19.11.2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : 1. M/s S Homes, రిజిస్టర్డ్ ఆఫీస్, డి.నెం. 8-3-167, మహదేవ నగర్, వనంతోపు, సూళ్లూరుపేట, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, **పార్టనర్స్ : 2. శ్రీ సొల్లేటి వెంకటరమణయ్య, తండ్రి :** యస్ పెద్ద కొండయ్య, డి.నెం. 12-468, నారాయణరావుపేట, మోడ్రన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు-524001. **3. శ్రీమతి సోలేటి భాగ్య లక్ష్మి, భర్త :** యస్.వి.రమణయ్య, డి.నెం. 12-468, నారాయణరావుపేట, మోడరన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. **4. శ్రీ కాపుగంటి జయ ప్రకాష్, తండ్రి :** కె. వెంకట సుబ్బయ్య, డి.నెం. 8/80, రాజవీధి, గూడూరు-524101. **5. శ్రీ మన్నెం శ్రీనివాసులు, తండ్రి :** యన్. రామసుబ్బయ్య, పోలీస్ స్టేషన్ దగ్గర, ముత్తుకూరు-524344. **హామీదారు/లు : 6. సోలెట్టి వెంకట రాంనాయుడు, తండ్రి :** సోలెట్టి పెద్ద కొండయ్య, డి.నెం. 12-468, నారాయణరావుపేట, మోడరన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. **7. సోలెట్టి భాగ్య లక్ష్మి, భర్త :** యస్.వి.రామయ్యయ్య, డి.నెం. 12-468, నారాయణరావుపేట, మోడ్రన్ హైస్కూల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు 524001. **8. కె జయ ప్రకాష్, తండ్రి :** కె వెంకట సుబ్బయ్య, డి.నెం. 8/80, రాజా వీధి, గూడూరు-524101. **9. ఎమ్.శ్రీనివాసులు, తండ్రి :** ఎమ్.రామసుబ్బయ్య, పోలీస్ స్టేషన్ దగ్గర, ముత్తుకూరు-524344. 10. కె.నాగేశ్వరరావు, తండ్రి : కె.రంగయ్య, సెట్టి, 10-49, బాపూజీ వీధి, సూళ్లూరుపేట సిటీ, నెల్లూరు-524121. **11. మరణించిన శ్రీ కె కోటేశ్వరరావు, తండ్రి :** కె.రంగయ్య శెట్టి, 9-8-62, బాపూజీ స్ట్రీట్, సూళ్లూరుపేట నగరం, నెల్లూరు-524121 చట్టరీత్యా వారసులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : అనగా 1.శ్రీమతి పద్మావతి - భార్య, 2. శ్రీమతి పి.శైలజ, కుమార్తె, 3. శ్రీమతి కె నీలిమ- కుమార్తె, 4. శ్రీ శంకర్ దయాళ్ గుప్తా-కుమారుడు.

బకాయి మొత్తం: తేది.31-10-2025 నాటికి: రూ.4,87,13,301/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై ఏడు లక్షల పదమూడు వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలుమరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తి వివరములు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ప్రస్తుతం తిరుపతి), గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, సూళ్లూరుపేట మున్సిపాలిటీ, వనంతోపు వీధి ఏరియా, డి.నెం.4-199 యొక్క పడమర వైపున, పట్టా నెం.159, సర్వే నెం.5/2 మరియు 20 లో ఇంటి స్థలం విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు లేదా 593 అంకణములు లేదా 4749.11 చ॥గజములలోని నివాసయోగ్యమైన ఫ్లాట్ 1) శ్రీ కందగడ్డల నాగేశ్వర రావు మరియు 2) శ్రీ కందగడ్డల కోటేశ్వర రావు (మరణించినారు) వారి పేరున కలదు. 1వ అంతస్తు : ఫ్లాట్ నెం.1, 2, 3, 4, 5, 6, 8, 9, 10, 2వ అంతస్తు : ఫ్లాట్ నెం.1, 2, 3, 8, 9, 3వ అంతస్తు : ఫ్లాట్ నెం.4,5,7,8,10, మొత్తం 19 ఫ్లాట్లు సూళ్లూరుపేట మున్సిపాలిటీ వారి తనఖాలో ఉన్న 4వ అంతస్తులోని ఫ్లాట్స్ నెం.1, 2, 3, 4.

హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** నెర్రి కాలువ, **దక్షిణం:** కె కృష్ణారావు స్థలం & ఇల్లు, **ఉత్తరం:** పరమేశ్వరి నగర్ లేఅవుట్ కాంపౌండ్ వాల్.

రిజర్వుధర :రూ.260.00 లక్షలు ధరావతు :రూ.26.00 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం రూ.1.00 లక్ష ఆస్తి ఐడి నెం. : IDIB6609853570A

ఆస్తి పై ఋణభారాలు : ఏవి తెలియవు (సూళ్లూరుపేట మున్సిపాలిటీ వారి తనఖాలోని నాల్గవ అంతస్థులోని ఫ్లాటు నెం.1, 2, 3, 4 లు మినహాయించి)

ఇ-వేలం తేది & సమయం: 19-11-2025 ఉదయం 10.00 గంటలకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.

ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

తేది: 31.10.2025, ప్రదేశం: నాయుడుపేట — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

(c) eenadu